# ఇండియన్ ఎకానమీ

## భూసంస్కరణలు

**1.** భూసంస్కరణలను విమోచనం (Liberative), పంచిపెట్టేవి (Distributive), వ్యవస్థా పూర్వకమైన (Organisational), అభివృద్ధికరమైన (Developmental) అని నాలుగు రకాలుగా వివరించిన ఆర్థికవేత్త ఎవరు?

ఎ) జి.పార్థసారథి   బి) రాజ్‌కృష్ణ
సి) హెచ్.డి.మాలవీయ   డి) పి.సి.జోషి

**2.** లోపభూయిష్టమైన భూస్వామ్య విధానాలే భారత వ్యవసాయరంగంలో తక్కువ ఉత్పాదకతకు కారణమని వివరించిన ఆర్థికవేత్త ఎవరు?

ఎ) వాల్కర్ (1889)   బి) ఆర్.కె.ముఖర్జీ (1898)
సి) జె.ఎన్.నెహ్రూ (1896)   డి) పి.సి.జోషి (1978)

**3.** స్వాతంత్ర్యమంటే విదేశీపాలన నుంచి విముక్తి పొందడమేకాదు, భారత పెట్టుబడిదారుల, భూస్వాముల దోపిడీ నుంచి ప్రజలను, రైతులను విముక్తులను చేయడమేనని అభిప్రాయపడింది ఎవరు?

ఎ) జె.ఎన్.నెహ్రూ   బి) అంబేడ్కర్
సి) మహాత్మాగాంధీ   డి) వల్లభాయ్ పటేల్

**4.** నిజాం సొంత ఖర్చుల కోసం నిర్దేశించిన భూమి లేదా గ్రామాలకు ఏమని పేరు?

ఎ) ఖల్సా   బి) జాగీరు
సి) ఇనామ్   డి) సర్ఫేఖాస్

**5.** దివానీ అంటే...?

ఎ) ప్రభుత్వ ప్రత్యక్ష పాలన   బి) ప్రజల ప్రత్యక్ష పాలన
సి) ప్రభుత్వ పరోక్ష పాలన   డి) ప్రజల పరోక్ష పాలన

**6.** హైదరాబాద్ రాజ్యంలో క్రమబద్ధమైన సర్వే సెటిల్‌మెంట్ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

ఎ) 1870   బి) 1873   సి) 1875   డి) 1877

**7.** నిజాం జారీచేసిన ఫర్మానా ప్రకారం నాటి జాగీర్దారుల్లో ఎన్ని రకాల అక్రమ నిర్బంధ వసూళ్లు ఉండేవని తెలుస్తోంది?

ఎ) 72   బి) 92   సి) 82   డి) 62

**8.** రైత్వారీ విధానాన్ని థామస్ మన్రో మద్రాసు రాష్ట్రంలో ఎప్పుడు ప్రవేశపెట్టాడు?

ఎ) 1792   బి) 1793   సి) 1794   డి) 1795

**9.** హైదరాబాద్ సంస్థానంలో ఆసామీషిక్మీ చట్టం (కౌలుదారుల చట్టం) ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

ఎ) 1940   బి) 1947   సి) 1944   డి) 1946

**10.** హైదరాబాద్ రాష్ట్రంలో కౌలుదారుల స్థితిగతులను పరిశీలించి 1939లో సూచనలు ఇచ్చిన కౌలుదారీ కమిటీ ఏది?

ఎ) ఎం.ఎస్.భరూచా కమిటీ   బి) సాలార్‌జంగ్ కమిటీ
సి) ఎ.ఎం.ఖుస్రో కమిటీ   డి) డాక్టర్ మాన్ కమిటీ



www.eenadupratibha.net

**11.** బెతాయి (Batai) అంటే...?

ఎ) పంటలో భాగం (Crop sharing) బి) ద్రవ్యరూప కౌలు

సి) ఎ, బి డి) ఏదీకాదు

**12.** పండించే పంటలో స్థిరమైన భాగాన్ని ఉత్పత్తితో సంబంధం లేకుండా కౌలుదారుడు చెల్లించే పద్ధతిని ఏమంటారు?

ఎ) బెతాయి బి) నజరానా సి) గల్లామాక్త్యా డి) ఏదీకాదు

**13.** 'ఒక వ్యక్తికి బండనేలను, అంటే నిస్సారమైన భూమిని శాశ్వతంగా ఇస్తే అతడు దాన్ని ఉద్యానవనంగా మారుస్తాడు. ఒకవేళ మంచితోటను తొమ్మిది సంవత్సరాలు కౌలుకు ఇస్తే దాన్ని ఎడారిగా మారుస్తాడు'- అన్నది ఎవరు?

ఎ) డి.ఆర్.గాడ్గిల్ బి) రామస్వామి సి) ఆర్థర్ లూయిస్ డి) ఆర్థర్ యంగ్

**14.** భూసంస్కరణల ఆవశ్యత ఏమిటి?

ఎ) వ్యవసాయ ఆదాయంలో అసమానతల తగ్గింపు బి) వ్యవసాయ ఉత్పత్తి పెంపు

సి) స్వయం ఉపాధి అవకాశాల పెంపు డి) అన్నీ

**15.** ఏ దేశంలో 94 శాతం కమతాలు రెండు హెక్టార్ల కంటే తక్కువ పరిమాణంలో ఉన్నాయి?

ఎ) చైనా బి) అమెరికా సి) జపాన్ డి) భారత్

**16.** 'దున్నేవారికే భూమి యాజమాన్యం కల్పించాలని' ఏ కాంగ్రెస్ సభలో తీర్మానించారు?

ఎ) 1931 – కరాచీ బి) 1919 – అమృత్‌సర్

సి) 1929 – లాహోర్ డి) 1935 – మద్రాసు

**17.** జైపూర్ కాంగ్రెస్ మహాసభ ఎవరి అధ్యక్షతన 'వ్యవసాయ సంస్కరణల కమిటీ'ని ఏర్పాటు చేసింది?

ఎ) రాజేంద్ర ప్రసాద్ బి) మౌలానా ఆజాద్

సి) టంగుటూరి ప్రకాశం డి) జె.సి.కుమారప్ప

**18.** 1937 ఎన్నికల్లో పోటీ చేయడానికి రైతాంగానికి కొన్ని సీట్లు కేటాయించాలని మొదట డిమాండ్ చేసింది ఎవరు?

ఎ) ఎన్.జి.రంగా బి) టి.ప్రకాశం

సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) భోగరాజు పట్టాభి సీతారామయ్య

**19.** జమీందారీ విధానంలోని రైతుల పరిస్థితులను పరిశీలించడానికి నియమించిన కమిటీకి అధ్యక్షుడు ఎవరు?

ఎ) ఎన్.జి.రంగా బి) డి.గోపాలకృష్ణయ్య

సి) బి.పి.సీతారామయ్య డి) టి.ప్రకాశం

**20.** ఆచార్య రంగా ఆధ్వర్యంలో 'ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం' ఎప్పుడు ఏర్పడింది?

ఎ) 1926 బి) 1927 సి) 1928 డి) 1929

**21.** కిందివాటిని జతపరచండి.

1) ఖోండుల తిరుగుబాటు ఎ) 1846

2) రంప తిరుగుబాటు బి) 1864

3) గంజాం ఏజెన్సీ తిరుగుబాటు సి) 1832

4) కోయిలకుంట తిరుగుబాటు డి) 1879

ఎ) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి

సి) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ డి) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి

**22.** కింది సంఘాలు ఏర్పడిన సంవత్సరాలను జతపరచండి.

1) ఆంధ్రరాష్ట్ర రైతు జమీన్ సంఘం — ఎ) 1931

2) అఖిల భారత కిసాన్ సభ — బి) 1936

3) ఆంధ్రజన సంఘం — సి) 1921

4) ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం — డి) 1928

ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
బి) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
సి) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
డి) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి

**23.** నిడుబ్రోలులో వ్యవసాయదారుల రాజకీయ పాఠశాలను ఆచార్య రంగా ఎప్పుడు ప్రారంభించారు?

ఎ) 1930 బి) 1931 సి) 1932 డి) 1933

**24.** 1937లో కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ ఆర్థిక, రాజకీయ శాస్త్ర వేసవి శిబిరాలను (Summer School of Economics & Politics) ఎక్కడ ఏర్పాటు చేసింది?

ఎ) విజయవాడ బి) ఒంగోలు సి) కాకినాడ డి) విశాఖపట్నం

**25.** 1937లో రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు సుమారు రెండు వేల మైళ్ల రైతు రక్షణ యాత్రను నిర్వహించింది?

ఎ) ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం
బి) ఆంధ్ర రైతు దండు
సి) ఆంధ్రజన సంఘం
డి) అఖిల భారత కిసాన్ సభ

**26.** వెట్టి చాకిరి, వ్యాపారస్తుల సంఘం అనే కరపత్రాలను ప్రచురించింది?

ఎ) ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘం
బి) ఆంధ్ర మహాసభ
సి) అఖిల భారత కిసాన్ సభ
డి) జస్టిస్ పార్టీ

**27.** హైదరాబాద్ (జాగీర్ల రద్దు) రెగ్యులేషన్ చట్టాన్ని ఎప్పుడు చేశారు?

ఎ) 1947 ఆగస్టు 15
బి) 1948 ఆగస్టు 15
సి) 1949 ఆగస్టు 15
డి) 1950 ఆగస్టు 15

**28.** హైదరాబాద్ ఇనామ్ భూముల రద్దు చట్టాన్ని ఎప్పుడు చేశారు?

ఎ) 1955 బి) 1954 సి) 1953 డి) 1952

**29.** మద్రాసు ఎస్టేట్ రద్దు (రైత్వారీకి మార్పు) బిల్లును మద్రాసు శాసన సభ ఎప్పుడు ఆమోదించింది?

ఎ) 19 ఏప్రిల్ 1947 బి) 19 ఏప్రిల్ 1948 సి) 19 ఏప్రిల్ 1949 డి) 19 ఏప్రిల్ 1950

**30.** హైదరాబాద్ (తెలంగాణ ప్రాంతం) కౌలు వ్యవసాయ భూముల చట్టాన్ని ఎప్పుడు చేశారు?

ఎ) 1949 బి) 1950 సి) 1951 డి) 1952

**31.** మద్రాసు ప్రభుత్వం ఆంధ్రప్రాంత కౌలుదార్లు, రైతు రక్షణ చట్టాన్ని ఎప్పుడు జారీ చేసింది?

ఎ) 1947 బి) 1948 సి) 1949 డి) 1950

**32.** లక్కరాజు సుబ్బారావు అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ఏ అంశాలపై సూచనలు చేసింది?

ఎ) కౌలు రక్షణ, కౌలు పరిమాణం
బి) భూస్వాములు – కౌలుదారుల మధ్య సంబంధాల క్రమబద్ధీకరణ
సి) సొంత వ్యవసాయం కోసం భూములకు కనిష్ఠ – గరిష్ఠ పరిమితులను నిర్దేశించడం
డి) పైవన్నీ

**33.** ఆంధ్రప్రదేశ్ భూ కమతాల గరిష్ఠ పరిమితి చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?

ఎ) 1958 బి) 1959 సి) 1960 డి) 1961

**34.** ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంత) విఘటన నిరోధక, కమతాల సమీకరణ చట్టం చేసిన సంవత్సరం?

ఎ) 1956 బి) 1957 సి) 1966 డి) 1967

**35.** నల్గొండ జిల్లా పోచంపల్లి గ్రామంలో భూదానోద్యమం ప్రారంభమైన రోజు?

ఎ) 1951 ఏప్రిల్ 16 బి) 1951 ఏప్రిల్ 17 సి) 1951 ఏప్రిల్ 18 డి) 1951 ఏప్రిల్ 19

**36.** ఫోర్డ్ ఫౌండేషన్ టీమ్ (1959) సూచనల మేరకు 1960-61లో ప్రారంభించిన కార్యక్రమం?

ఎ) సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం (IADP)

బి) సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం (IAAP)

సి) అధిక దిగుబడి విత్తనాల కార్యక్రమం (HYVP)

డి) కరవు పీడిత ప్రాంతాల కార్యక్రమం (DPAP)

**37.** సాంద్ర వ్యవసాయ జిల్లాల కార్యక్రమం కింద పైలట్ ప్రాజెక్టుగా దేశంలోని ఎన్ని జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రారంభించారు?

ఎ) 6 బి) 7 సి) 8 డి) 18

**38.** ఆంధ్రప్రదేశ్‌లో IADP కార్యక్రమం కింద ఎంపికైన జిల్లా ఏది?

ఎ) తూర్పు గోదావరి బి) కృష్ణా సి) గుంటూరు డి) పశ్చిమ గోదావరి

**39.** 'హరిత విప్లవంతోపాటు సామాజిక న్యాయంపై ఆధారపడిన విప్లవం ఏర్పడితే తప్ప ఈ పచ్చని విప్లవం ఎంతమాత్రం పచ్చగా ఉండబోదని కాలం హెచ్చరిస్తోందని' ఆందోళన వ్యక్తం చేసిందెవరు?

ఎ) వై.బి.చవాన్ బి) జగ్జీవన్‌రాం సి) లాల్‌బహదూర్ శాస్త్రి డి) జవహర్‌లాల్ నెహ్రూ

**40.** 'పంట పంచుకునే కౌలుదార్లను, ఇతర కౌలుదార్లను పెద్ద మొత్తంగా వెళ్లగొట్టడం ఆపివేయకపోతే హరిత విప్లవం ఎర్ర (Red) గా మారే అవకాశం ఉంది' అని పేర్కొన్నది?

ఎ) ఆర్.ఎల్.బ్రౌన్ బి) లాడెజినిస్కీ వోల్ఫ్ సి) పి.సి.జోషి డి) వి.ఎం.జొకాడే

**41.** తెలంగాణలో కౌలు సంస్కరణల ప్రకారం 1950 కి పూర్వం ఎన్ని సంవత్సరాలు భూమి ఆధీనంలో (possesion) ఉన్నవారికి రక్షణ కల్పించారు?

ఎ) 12 సంవత్సరాలు బి) 10 సంవత్సరాలు సి) 6 సంవత్సరాలు డి) 5 సంవత్సరాలు

**42.** 1950 కౌలుదారీ చట్టం (తెలంగాణ)లోని ఏ సెక్షన్ రక్షిత కౌలుదారులకు యాజమాన్య హక్కులు కల్పించే అవకాశాన్ని ఇస్తుంది?

ఎ) సెక్షన్ 38 – ఇ బి) సెక్షన్ 83 – ఇ సి) సెక్షన్ 36 – ఇ డి) సెక్షన్ 63 – ఇ

**43.** ఆంధ్రప్రదేశ్ కౌలుదారుల, రైతుల రక్షణ చట్టాన్ని ఎప్పుడు చేశారు?

ఎ) 1976 బి) 1977 సి) 1978 డి) 1979

**44.** క్రమపద్ధతిలో కౌలుదారులను నమోదు చేయడానికి ఉద్దేశించిన 'ఆపరేషన్ బార్గా'ను ఏ రాష్ట్రంలో చేపట్టారు?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) పశ్చిమ్ బంగ డి) పంజాబ్

**45.** కిందివాటిలో 34వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చిన చట్టం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1961

బి) ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1973

సి) ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ ప్రాంతం) ఇనామ్‌ల రద్దు చట్టం – 1955

డి) ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) ఇనామ్ రద్దు, రైత్వారీలోకి మార్పు చట్టం – 1956

**46.** ఆంధ్రప్రదేశ్ భూ కమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1973 ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 1 జనవరి 1974 బి) 1 జనవరి 1975 సి) 1 జనవరి 1976 డి) 1 జనవరి 1977

**47.** ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1973 భూములను ఎన్ని రకాలుగా వర్గీకరించింది?

ఎ) 5 బి) 6 సి) 11 డి) 15

**48.** ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1973 ప్రకారం 'ఒక కుటుంబం' అంటే ఎంతమంది?

ఎ) 4 బి) 5 సి) 6 డి) 8

**49.** ఆంధ్రప్రదేశ్ భూ కమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1973 ప్రకారం ఒక కుటుంబం గరిష్ఠంగా ఎంత మాగాణి భూమి ఉంచుకోవచ్చు?

ఎ) 10 – 27 ఎకరాలు బి) 12 – 25 ఎకరాలు

సి) 15 – 40 ఎకరాలు డి) 18 – 50 ఎకరాలు

**50.** ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం – 1973 ప్రకారం ఒక కుటుంబం గరిష్ఠంగా ఎంత మెట్టభూమిని తమ యాజమాన్యంలో ఉంచుకోవచ్చు?

ఎ) 13.5 – 40 ఎకరాలు బి) 16.5 – 45 ఎకరాలు

సి) 18 – 50 ఎకరాలు డి) 35 – 54 ఎకరాలు

**51.** 1975 అత్యవసర పరిస్థితి కాలంలో స్వరణ్‌సింగ్ కమిటీ కిందివాటిలో వేటిని రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చాలని సిఫారసు చేసింది?

ఎ) వ్యవసాయ రంగం బి) విద్యారంగం సి) ఎ, బి డి) ఏవీకాదు

## జవాబులు

**1–బి; 2–ఎ; 3–సి; 4–డి; 5–ఎ; 6–సి; 7–సి; 8–ఎ; 9–సి; 10–ఎ; 11–ఎ; 12–సి; 13–డి; 14–డి; 15–సి; 16–బి; 17–డి; 18–ఎ; 19–డి; 20–సి; 21–సి; 22–ఎ; 23–డి; 24–బి; 25–బి; 26–బి; 27–సి; 28–ఎ; 29–సి; 30–బి; 31–సి; 32–డి; 33–డి; 34–ఎ; 35–సి; 36–ఎ; 37–బి; 38–డి; 39–ఎ; 40–బి; 41–సి; 42–ఎ; 43–డి; 44–సి; 45–బి; 46–బి; 47–సి; 48–బి; 49–ఎ; 50–డి; 51–సి.**

**రచయిత: డా॥ అడెపు వెంకటరమణ**